रजिस्ट्री सं डी—२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి—221

मूल्य रु 5.00 पैसे
[Price Rs.15.00 Paise.
మూల్యము : రూ.15.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं २ | नई दिल्ली | सोमवार | ४ जूलई २०११/२३ जेष्ठा | संण्ड १९ |
| No. 2 | New Delhi | Monday | 4 July, 2011/23 Jyeshtha | Vol. 19 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 4 జూలై 2011 / 23 జ్యేష్ఠ | సంపుటము 19 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 22nd March, 2011/Chaitra, 1933 Khara.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Advocates Act, 1961 [Act No.25 of 1961] (2) The Child Labour (Prohibition and Regulation) Act, 1986 [Act No. 61 of 1986] (3) The Designs Act, 2000 [Act No.16 of 2000] (4) The Commissions for Protection of Child Rights Act, 2005 [Act No. 4 of 2006] and (5) The State Emblem of India (Prohibition of Improper Use) Act, 2005 [Act No.50 of 2005] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) అడ్వకేట్ల చట్టము, 1961 (1961లోని 25వ చట్టము) (2) బాల శ్రామికుల (నిషేధ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 1986 (1986లోని 61వ చట్టము) (3) డిజైనుల చట్టము, 2000 (2000లోని 16వ చట్టము) (4) బాలల హక్కుల రక్షణ కమీషన్ల చట్టము, 2005 (2006లోని 4వ చట్టము) మరియు (5) భారత ప్రతీక (అనుచితముగా ఉపయోగించుటను నిషేధించుటకైన) చట్టము, 2005 (2005లోని 50వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# డిజైనుల చట్టము, 2000

(2000లోని 16వ చట్టము)

[25 మే, 2000]

**డిజైనుల రక్షణకు సంబంధించిన శాసనమును ఏకీకరించుటకు మరియు సవరించుటకైన చట్టము.**

భారత గణరాజ్యము యొక్క యాభై ఒకటవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

## అధ్యాయము-1

## ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును డిజైనుల చట్టము, 2000 అని పేర్కొనవచ్చును.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది కేంద్ర ప్రభుత్వము అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును మరియు ఈచట్టము యొక్క వేరువేరు నిబంధనలకు వేరువేరు తేదీలను నియతము చేయవచ్చును మరియు ఈ చట్టము ప్రారంభమునకు సంబంధించి ఏదేని అట్టి నిబంధనలోని ఏదేని నిర్దేశము, అట్టి నిబంధన ఆ నిర్దేశము అమలులోనికి వచ్చుటకు సంబంధించి చేయబడిన నిర్దేశముగా అన్వయించ వలెను.

నిర్వచనములు.

2. ఈ చట్టములో విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,-

(ఎ) "వస్తువు" అనగా వినిర్మాణము చేయబడిన ఏదేని వస్తువు మరియు కృత్రిమముగా లేక కొంత భాగము కృత్రిమముగాను మరియు కొంత భాగము సహజముగా వున్న ఏదేని పదార్థము అని అర్థము మరియు విడిగా తయారుచేసి అమ్ముటకు వీలైన వస్తువు యొక్క ఏదేని భాగము చేరియుండును;

(బి) "కంట్రోలరు" అనగా 3వ పరిచ్ఛేదములో నిర్దేశించిన పేటెంట్లు, డిజైనులు మరియు వ్యాపార చిహ్నముల యొక్క కంట్రోలరు-జనరల్ అని అర్థము;

(సి) "కాపీరైటు" అనగా డిజైను ఏ తరగతిలో రిజిస్టరు చేయబడినదో ఆ తరగతికి చెందిన ఏదేని వస్తువు డిజైనుకు వర్తించు ప్రత్యేక హక్కు అని అర్థము;

(డి) "డిజైను" అనగా రెండు లేక మూడు పరిమాణములలో లేక రెండు ప్రరూపములలో పారిశ్రామిక ప్రక్రియ లేక మార్గముల ద్వారా చేతితోగాని యంత్రముతో గాని లేక రసాయనములతో విడిగా లేక కలిసిగాని ఏదేని వస్తువుకు వర్తింపచేసిన ఆకారము, ఆకృతి, రీతి, అలంకారము లేక వరుసలు లేక రంగుల కలయిక యొక్క లక్షణములు మాత్రమే మరియు పూర్తి అయిన వస్తువును కంటితో చూడటం ద్వారా మాత్రమే నిర్ధారించుట అని అర్థము. కాని నిర్మాణము యొక్క విధానము లేక సూత్రమేదియు లేక వాస్తవముగా

1958లో 43వ చట్టము 1860లో 45వ చట్టము. 1957లో 14వ చట్టము.

కేవలము యాంత్రిక పరికరమేదియు మరియు వ్యాపార మరియు పణ్య చిహ్నముల చట్టము, 1958 యొక్క 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (v)లో నిర్వచించినట్లుగా ఏదేని వ్యాపార చిహ్నం లేక భారత శిక్షాస్మృతి యొక్క 479వ పరిచ్ఛేదములో నిర్వచించినట్టి ఆస్తి చిహ్నము లేక కాపీరైటు చట్టము, 1957 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (సి) లో నిర్వచించినట్టి ఏదేని కళాత్మక కృతిచేరి యుండదు.

1970లో 39వ చట్టము.

(ఇ) "ఉన్నత న్యాయస్థానము" అనుపదము పేటెంట్ల చట్టము, 1970 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (i)లో దానికి ఒసగబడిన అర్థమునే కలిగియుండును.

(ఎఫ్) "శాసనిక ప్రతినిధి" అనగా మృతుని సంపదకు శాసన పూర్వకముగా ప్రాతినిధ్యము వహించు వ్యక్తి అని అర్థము;

(జి) డిజైనుకు సంబంధించి "అసలైనది" అనగా అట్టి డిజైను యొక్క కర్తచే మౌలికముగా చేయబడినవి అని అర్థము మరియు ఇందులో అవి స్వతహాగా పాత విషయాలే అయినప్పటికీ, వాటి వర్తింపులో క్రొత్తవైనప్పుడు అవి కూడచేరును.

1970లో 39వ చట్టము.

(హెచ్) "పేటెంటు కార్యాలయము" అనగా పేటెంట్లచట్టము, 1970 యొక్క 74వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన పేటెంట్ కార్యాలయము అని అర్థము;

(ఐ) "విహిత" అనగా ఈచట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(జె) "నూతన లేక అసలు డిజైను యజమాని" అనగా,-

(i) డిజైను యొక్క కర్త మంచి ప్రతిఫలము పొంది ఇతర వ్యక్తి కొరకు ఆ పనిని చేసినప్పుడు, ఎవరి కొరకు ఆ పని చేయబడినదో, ఆ వ్యక్తి అనియూ;

(ii) ఏ వ్యక్తియైనను ఏదేని వస్తువునకు డిజైను లేక డిజైనును వర్తింప చేయు హక్కును కేవలం ఎవరేని ఇతర వ్యక్తి ద్వారా లేక ఇతర విధముగా పొందినపుడు అట్లు పొందిన డిజైను లేక హక్కునకు సంబంధించినంత మేరకు దానిని అట్లు పొందిన వ్యక్తి అనియూ; మరియు

(iii) ఏదేని ఇతర సందర్భములో, డిజైను యొక్క కర్త అనియూ అర్థము మరియు డిజైనులోని ఆస్తి లేక దానిని వర్తింపచేయు హక్కును ఎవరేని ఇతర వ్యక్తి అసలు యజమాని నుండి పొందినపుడు, అట్టి ఇతర వ్యక్తియు ఇందులో చేరి ఉండును.

## అధ్యాయము-2

## డిజైనుల రిజిస్ట్రీకరణ

కంట్రోలరు మరియు ఇతర అధికారులు. 1958లో 43వ చట్టము.

3.(1) వ్యాపార మరియు పణ్య చిహ్నముల చట్టము, 1958 యొక్క 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన పేటెంట్లు, డిజైనులు మరియు వ్యాపార చిహ్నముల కంట్రోలరు-జనరల్ ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము డిజైనుల కంట్రోలరుగా వుండును.

(2) ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము కేంద్రప్రభుత్వము, తాను యుక్తమని భావించునంతమంది పరీక్షకులను మరియు అట్టి హోదాలోని ఇతర అధికారులను నియమించవచ్చును.

(3) ఈ చట్టపు నిబంధనలకు లోబడి, ఉప-పరిచ్ఛేదము (2) క్రింద నియమించ-బడిన అధికారులు ఈ చట్టము క్రింద కంట్రోలరు యొక్క అట్టి కృత్యములను తన అధీక్షణ మరియు ఆదేశముల క్రింద నిర్వర్తించుటకు ఆయన, ఆయా సమయములందు, వ్రాతమూలకమైన సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా, వారికి ప్రాధికారము ఈయవచ్చును.

(4) ఉప-పరిచ్ఛేదము (3) యొక్క నిబంధనల వ్యాపకతకు భంగము కలుగకుండా, కంట్రోలరు వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా మరియు దానిలో వ్రాసి ఉంచదగు కారణములపై ఉప-పరిచ్ఛేదము (2) క్రింద నియమించబడిన అధికారి సమక్షమున పెండింగులోవున్న ఏదేని విషయమును ఉపసంహరించవచ్చును మరియు ఆయన సరిక్రొత్తగాగాని లేక అట్లు అది ఉపసంహరించబడిన స్థాయి నుండి గాని దానిని స్వయముగా నిర్వహించవచ్చును లేక ఉప-పరిచ్ఛేదము (2) క్రింద నియమించబడిన మరియొక్క అధికారికి దానిని బదిలీ చేయవచ్చును. ఆయన బదిలీ ఉత్తరువులోని ప్రత్యేక ఆదేశములకు లోబడి, సరిక్రొత్తగా గాని లేక అట్లు బదిలీచేయబడిన స్థాయి నుండి గాని ఆ విషయమును కొనసాగించవచ్చును.

J-152-19

కొన్ని తరహాల డిజైనుల రిజిస్ట్రీకరణపై నిషేధము.

4. ఒక డిజైను,-

(ఎ) అది నూతనమైనది లేక అసలైన డిజైనుకానప్పుడు; లేక

(బి) భారతదేశములో ఎక్కడైననుగాని లేక ఏదేని ఇతరదేశములో వున్న ప్రజలకు గాని దాఖలుచేయు తేదీకి ముందు లేదా వర్తించుచోట్ల రిజిస్ట్రేషను దరఖాస్తు తేదీకి ముందు సాకార రూపములో ప్రచురించుట ద్వారా లేదా ఉపయోగించుట ద్వారా లేదా ఏదేని ఇతర పద్ధతిలో వెల్లడిచేయబడినప్పుడు; లేక

(సి) తెలిసిన డిజైనులు లేదా తెలిసిన డిజైనుల కలయిక నుండి స్పష్టముగా వేరు చేయుటకు వీలులేనిదైనప్పుడు; లేక

(డి) అది కళంకాపాదకమైన లేదా అశ్లీలమైన విషయముతో కూడిన లేదా కలిగినదైనప్పుడు అట్టి డిజైనును-

రిజిస్టరు చేయరాదు.

డిజైనుల రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తు.

5.(1) కంట్రోలరు ఏ దేశములోనైనను పూర్వమే ప్రచురించని మరియు అది ప్రజాశాంతికి లేక నైతికతకు భంగము కలుగని ఏదేని నూతనమైన లేక అసలైన డిజైనుకు యజమానిగా క్లెయిముచేయుచున్న ఎవరేని వ్యక్తి చేసే దరఖాస్తుపై ఈ చట్టము క్రింద ఆ డిజైనును రిజిస్టరు చేయవచ్చును:

అయితే, ఆ కంట్రోలరు, అట్టి రిజిస్ట్రీకరణకు ముందుగా ఈ చట్టము మరియు దాని క్రింద చేసిన నియమముల క్రింద ఆ డిజైనును రిజిస్టరు చేయుటకు సామర్థ్యము కలిగివున్నదా అను విషయమును నిర్ధారించుటకు 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద నియమించబడిన పరీక్షకునికి దానిని పరీక్షించు నిమిత్తము నిర్దేశించ వలెను మరియు అట్టి నిర్దేశముపై పరీక్షకుని నివేదికను పర్యాలోచించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింది ప్రతిదరఖాస్తు విహిత ప్రరూపములో వుండవలెను మరియు విహిత ఫీజును జతచేసి దానిని పేటెంటు కార్యాలయములో విహిత రీతిలో దాఖలుపరచవలెను.

(3) డిజైనును ఒకటికంటె ఎక్కువ తరగతిలో రిజిస్టరు చేయకూడదు మరియు డిజైనును ఏ తరగతిలో రిజిస్టరు చేయవలెనను సందేహము వచ్చిన సందర్భములో, కంట్రోలరు ఆ ప్రశ్నను నిర్ణయించవచ్చును.

(4) కంట్రోలరు, తాను యుక్తమని తలచినచో, రిజిస్ట్రేషను కొరకు తనకు సమర్పించిన ఏదేని డిజైనును రిజిస్టరు చేయుటకు నిరాకరించవచ్చును; కాని అట్టి నిరాకరణ వలన వ్యథితుడైన ఎవరేని వ్యక్తి ఉన్నత న్యాయ స్థానమునకు అపీలు చేసుకొనవచ్చును.

(5) ఒక దరఖాస్తు, దాని దరఖాస్తుదారు చేసిన ఏదేని వ్యతిక్రమణ వలనగాని లేక నిర్లక్ష్యము వలన గాని విహిత కాలములో దానిని రిజిస్ట్రేషను చేయుటకు వీలుకాని రీతిలో పూర్తి చేయబడినప్పుడు అది వదలివేసినట్లు భావించబడవలెను.

(6) ఒక డిజైను రిజిస్టరు చేయబడినపుడు, రిజిస్ట్రీకరణ కొరకైన దరఖాస్తు తేదీన అది రిజిస్టరు చేయబడినట్లుగా ఉండవలెను.

ప్రత్యేక వస్తువు విషయములో రిజిస్ట్రీకరణ.

6. (1) విహిత తరగతికి చెందిన వస్తువులలో వున్న అన్నీ లేక ఏవేని వస్తువులకు సంబంధించిన డిజైనును రిజిస్టరు చేయవచ్చును.

(2) ఏదేని వస్తువు ఏ తరగతికి చెందినదో అను ఏదేని ప్రశ్న ఉత్పన్నమైనయెడల ఆ విషయమును కంట్రోలరు నిర్ధారించవలెను మరియు ఆయన నిర్ణయము అంతిమమై వుండును.

(3) ఒక తరగతికి చెందిన ఏదేని వస్తువు విషయములో దాని డిజైనును రిజిస్టరు చేసినప్పుడు, ఆ డిజైను యొక్క యజమాని ఆ వస్తువుల తరగతిలోని వేరొక వస్తువు లేక ఎక్కువ వస్తువుల యొక్క డిజైనులను ఈ క్రింది కారణముల వలన రిజిస్టరు చేయవలసిన దరఖాస్తులను నిరాకరించరాదు లేక దాని రిజిస్ట్రీకరణను శాసనమాన్యత లేనిదిగా చేయరాదు-

(ఎ) ఆ డిజైను పూర్వమే అట్లు రిజిస్టరు చేయబడినందున అది నూతనమైనది లేక అసలైన డిజైను కాదను కారణముపై; లేక

(బి) దరఖాస్తు చేయబడిన వస్తువు యొక్క డిజైనుకు సంబంధించి అది పూర్వమే రిజిస్టరు అయి ఉన్న కారణమున భారతదేశములో గాని లేక ఏదేని ఇతర దేశములోగాని

పూర్వమే ఆ డిజైనును ప్రచురించినారనే కారణముపై:

అయితే, అట్టి తదుపరి రిజిస్ట్రీకరణ, పూర్వ రిజిస్ట్రీకరణ వలన ఉత్పన్నమగు డిజైనులోని కాపీరైటు కాలావధిని పొడిగించదు.

(4) ఏదేని వస్తువునకు సంబంధించిన డిజైను రిజిస్ట్రీకరణ కొరకు ఎవరేని వ్యక్తి దరఖాస్తు చేసినప్పుడు; మరియు

(ఎ) ఆ డిజైనును మరొక వ్యక్తి మరే ఇతర వస్తువుకు సంబంధించి పూర్వమే రిజిస్టరు చేసి ఉండినప్పుడు; లేక

(బి) దరఖాస్తుకు సంబంధించిన డిజైను మరియొక్క వ్యక్తిచే దానికి లేక ఇతర వస్తువుకు సంబంధించి దాని స్వభావమును మార్చుటకు చాలినంతగా కాక లేక దాని గుర్తింపును తగినంతగా ప్రభావము చేయజాలని మార్పులు లేక తేడాలు గలిగిన డిజైనును పూర్వమే రిజిస్టరు చేసియున్నప్పుడు,

దరఖాస్తు పెండింగులోవున్న ఏ సమయములోనైనను, దరఖాస్తుదారు పూర్వమే రిజిస్టరు చేసిన డిజైనుకు రిజిస్టరైన యెడల ఈ పరిచ్ఛేదములో పైన పేర్కొనిన నిబంధనలు దరఖాస్తుచేయు సమయమున, దరఖాస్తుదారు ఆ డిజైను యొక్క రిజిస్టర్డ్ యజమాని అయినట్లుగా అతనికి వర్తించును.

రిజిస్టరు చేయబడిన డిజైనుల వివరాల ప్రచురణ.

7. కంట్రోలరు, డిజైను రిజిస్టరు చేయబడిన తరువాత సాధ్యమైనంత వెంటనే దాని యొక్క వివరములను విహితపరచునట్టి రీతిలో ప్రచురింపజేయవలెను. అటు తరువాత ఆ డిజైనును సార్వజనిక తనిఖీ కొరకు అందుబాటులోనికి రావలెను.

దరఖాస్తు మొదలగు వాటి ప్రత్యామ్నాయమునకు సంబంధించి ఉత్తరువులు చేయుటకు కంట్రోలరు యొక్క అధికారము.

8.(1) కంట్రోలరు, డిజైను రిజిస్టరు చేయబడుటకు ముందు ఎప్పుడైనను, విహితరీతిలో చేయబడిన క్లెయిము, డిజైను రిజిస్ట్రేషను కొరకు దరఖాస్తుదారు లేదా దరఖాస్తుదారులలో ఒకరు వ్రాతమూలకముగా చేసిన ఏదేని హస్తాంతరణ లేదా కరారు లేదా శాసనము అమలు వలన గాని ఆ డిజైను అప్పటికే రిజిస్టరైవున్నచో, దానికి లేదా దానిలోని దరఖాస్తుదారుల హితములకు లేదా డిజైనులో అవిభాజ్య వాటాకు హక్కు కలిగి వున్నారని రూఢిగా విశ్వసించినచో, ఈ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, ఆ దరఖాస్తును క్లెయిముదారు పేరుపై లేదా క్లెయిముదార్ల పేర్లపైన మరియు సందర్భము కోరువిధముగా, దరఖాస్తుదారు పేరుపై లేదా ఇతర ఉమ్మడి దరఖాస్తుదార్ల పేర్లపై చర్య తీసుకొనబడవలెనని ఆదేశించవచ్చును.

(2) పైన పేర్కొనినట్టి ఆదేశమేదిగాని, ఒక డిజైనును రిజిస్ట్రేషను చేసిన ఇద్దరు లేక అంతకంటే ఎక్కువమంది ఉమ్మడి దరఖాస్తుదారులలో ఒకరు చేసిన ఏదేని హస్తాంతరణ లేదా కరారుపై ఆ ఇతర ఉమ్మడి దరఖాస్తుదారు లేక దరఖాస్తుదారుల సమ్మతితో తప్ప ఈయరాదు.

(3) డిజైను యొక్క ప్రయోజనమును ఒనగూర్చు నిమిత్తము ఏదేని హస్తాంతరణ లేక కరారు వలన పైన పేర్కొనినట్టి ఆదేశమేదియు ఈ క్రింది సందర్భములలో తప్ప, ఈయరాదు-

(ఎ) రిజిస్ట్రేషను కొరకు చేసిన దరఖాస్తు సంఖ్యా నిర్దేశానుసారముగా అందలి డిజైనును గుర్తించుట; లేక

(బి) హస్తాంతరణ లేక కరారుచేసిన వ్యక్తిచే ఆ దరఖాస్తు చేయబడిన ఆ డిజైనుకు సంబంధించి హస్తాంతరణ లేక కరారుచేయబడినట్లుగా రశీదు కంట్రోలరుకు సమర్పించుట; లేక

(సి) న్యాయస్థానము యొక్క నిర్ణయము ద్వారా డిజైనుకు సంబంధించి క్లెయిము దారుల హక్కులు అంతిమముగా నిరూపించబడుట; లేక

(డి) ఉప-పరిచ్ఛేదము(5) క్రింద కంట్రోలరు దరఖాస్తును కొనసాగించుటకు లేక దానిని కొనసాగించు రీతిని క్రమబద్ధీకరించుటకు ఆదేశములను ఇచ్చుట;

(4) కంట్రోలరు, డిజైను రిజిస్టరు చేయబడుటకు ముందు ఎప్పుడైనను, డిజైను రిజిస్ట్రేషను కొరకు దరఖాస్తు చేసిన ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ ఉమ్మడి దరఖాస్తుదారు-లలో ఒకరు మరణించినయెడల, జీవించి ఉన్న సహ దరఖాస్తుదారు లేదా దరఖాస్తుదారులు ఈ విషయముపై చేసిన అభ్యర్థనపై మరణించిన వ్యక్తి యొక్క శాసనిక ప్రతినిధి యొక్క సమ్మతిని తీసుకొని ఆ దరఖాస్తును జీవించిఉన్న వ్యక్తి లేక వ్యక్తుల పేర్లపై మాత్రమే చర్య తీసుకొనవలెనని ఆదేశించవచ్చును.

(5) కంట్రోలరు, డిజైనును రిజిస్టరు చేయడానికైన దరఖాస్తును పరిశీలించుటకు ఉపక్రమించవలెనా లేదా ఏ రీతిలో ఉపక్రమించవలెను అను విషయములో ఉమ్మడి దరఖాస్తు దారుల మధ్య ఏదేని వివాదము ఉత్పన్నమైనచో, ఎవరేని పక్షకారులచే విహితరీతిలో అతడికి దరఖాస్తు చేసిన మీదట, మరియు సంబంధిత పక్షకారులందరికి ఆకర్ణింపబడుటకు అవకాశము ఇచ్చిన తరువాత ఒకరు లేక అంతకెక్కువ పక్షకారుల పేరు లేదా పేర్లపై దరఖాస్తును పరిశీలించుటకు వీలుకల్పించుట కొరకు లేక దానిని పరిశీలించుటకు ఉపక్రమించవలసిన రీతిని క్రమబద్ధీకరించుట కొరకు లేక సందర్భానుసారముగ ఆ ప్రయోజనముల రెండింటి కొరకు తాము సబబని భావించునట్టి ఆదేశములను ఈయవచ్చును.

రిజిస్ట్రీకరణ ధ్రువపత్రము.

9. (1) కంట్రోలరు ఒక డిజైనును రిజిస్టరు చేసినప్పుడు డిజైను యొక్క యజమానికి రిజిస్ట్రీకరణ ధ్రువపత్రమును మంజూరు చేయవలెను.

(2) కంట్రోలరు, అసలైన ధ్రువపత్రము పోయిన సందర్భములో లేదా అతడు యుక్తమని భావించిన ఏదేని ఇతర సందర్భములో ఆ ధ్రువపత్రము యొక్క ఒకటి లేక అంతకెక్కువ ప్రతులను అందజేయవచ్చును.

డిజైన్ల రిజిస్టరు.

10.(1) పేటెంటు కార్యాలయములో డిజైన్ల రిజిస్టరు అను పుస్తకమును నిర్వహించవలెను దానిలో రిజిస్టరైన డిజైన్ల యజమానుల పేర్లు మరియు చిరునామాలు, హస్తాంతరణల అధిసూచనలు మరియు రిజిస్ట్రీకృత డిజైన్ల సంక్రమణలు మరియు విహితపరచబడునట్టి ఇతర విషయములను నమోదు చేయవలెను మరియు అట్టి రిజిస్టరును, విహితపరచబడునట్టి భద్రతలకు లోబడి పూర్తిగాగాని లేక పాక్షికముగాగాని కంప్యూటరు ఫ్లాపీలు లేక డిస్కుల రూపంలో కూడ నిర్వహించబడవచ్చును.

(2) ఆ రిజిస్టరును ఉప-పరిచ్ఛేదము (1) క్రింద, పూర్తిగా లేక పాక్షికముగా కంప్యూటరు ఫ్లాపీలు లేక డిస్క్ ల రూపములో నిర్వహించినప్పుడు, రిజిస్టరులోని ఏదేని నమోదును గురించి ఈ చట్టములో చేయబడిన ఏదేని నిర్దేశమును కంప్యూటరు ఫ్లాపీలు లేక డిస్కులపై నిర్వహించబడిన నమోదుగా అన్వయించబడవలెను.

J-152-20

(3) ఈ చట్టము ప్రారంభమైనప్పుడు ఉన్నట్టి డిజైన్ల రిజిస్టరును ఈ చట్టము క్రింద డిజైన్ల రిజిస్టరులో చేర్చి మరియు అది ఈ రిజిస్టరులో భాగముగ ఉండవలెను.

(4) డిజైన్ల రిజిస్టరు, ఈ చట్టము ద్వారా దానిలో నమోదు చేయవలసినదిగా ఆదేశించబడిన లేక ప్రాధికారమీయబడిన ఏదేని విషయము ప్రథమ దృష్ట్యా సాక్ష్య మై ఉండును.

## అధ్యాయము-3
## రిజిస్ట్రీకృత డిజైన్లలో కాపీరైటు.

రిజిస్ట్రీకృత డిజైన్లపై కాపీరైటు.

11.(1) డిజైను రిజిస్టరు చేయబడినప్పుడు, డిజైను యొక్క రిజిస్ట్రీకృత యజమాని, ఈ చట్టము యొక్క నిబంధనలకు లోబడి, రిజిస్టరు చేయబడిన తేదీ నుండి పది సంవత్సరముల కాలావధి వరకు డిజైనుపై కాపీరైటును కలిగి ఉండును.

(2) సదరు పదిసంవత్సరములు ముగియుటకుముందు కాపీరైటుయొక్క కాలావధి పొడిగింపు కొరకు విహితరీతిలో కంట్రోలరుకు దరఖాస్తు చేసిన యెడల, కంట్రోలరు, విహిత ఫీజు చెల్లించిన మీదట, పది సంవత్సరముల అసలు కాలావధి ముగిసినప్పటి నుండి ఐదు సంవత్సరముల రెండవ కాలావధి కొరకు కాపీరైటు యొక్క కాలావధిని పొడిగించవలెను.

గడువు ముగిసిన డిజైన్ల పునరుద్ధరణ.

12.(1) 11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)క్రింద కాపీరైటు యొక్క పొడిగింపు కొరకు ఫీజు చెల్లించక పోవటము వలన వైఫల్యము చెందిన ఆ డిజైను అమలును కోల్పోయినప్పుడు ఆ డిజైను యొక్క యజమాని లేక అతడి శాసనిక ప్రతినిధి మరియు ఆ డిజైనును ఇద్దరు లేక అంతకంటె ఎక్కువ వ్యక్తులు ఉమ్మడిగా కలిగియున్నప్పుడు, కంట్రోలరు అనుమతితో, వారిలో ఒకరు లేక అంతకంటె ఎక్కువ మంది వ్యక్తులు ఇతరులను కలుపు కోకుండ, డిజైను ప్రభావరహితమైన తేదీనుండి ఒక సంవత్సరము లోపల విహిత పరచబడునట్టి ఫీజుచెల్లించిన మీదట డిజైనును పునరుద్ధరణ కొరకు విహితరీతిలో దరఖాస్తు చేయవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింది దరఖాస్తుతో విహితఫీజు చెల్లించుటలో వైఫల్యమునకు దారితీసిన పరిస్థితులను పూర్తిగా వివరించుచూ, విహితరీతిలో సత్యాపన జరిగినదను వివరణ ఉండవలెను మరియు కంట్రోలరు, తాను అవసరమని భావించునట్టి తదుపరి సాక్ష్యమును దరఖాస్తుదారు నుండి కోరవచ్చును.

గడువు ముగిసిన డిజైన్ల పునరుద్ధరణ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ.

13.(1) కంట్రోలరు, దరఖాస్తుదారు కోరిన సందర్భములో అతనిని ఆకర్షించిన మీదట లేక తాను యుక్తమని భావించిన మీదట కాపీరైటు కాలావధిని పొడిగించుట కొరకు ఫీజు చెల్లించుటలో జరిగిన వైఫల్యము ఉద్దేశపూర్వకముగా జరిగినదికాదని మరియు దరఖాస్తు చేయుటలో అనుచిత జాప్యము జరగలేదనియు సంతృప్తి చెందిన సందర్భములో కంట్రోలరు విహితపరచిన అదనపు ఫీజుతోపాటు కాపీరైటు కాలావధిని పొడిగించుట కొరకు చెల్లించని ఫీజు చెల్లించిన మీదట, డిజైను రిజిస్ట్రీకరణను పునరుద్ధరించ వలెను.

(2) కంట్రోలరు, ఈ చట్టము యొక్క నిబంధనల క్రింద ఏదేని దస్తావేజు లేక విషయము రిజిస్టరులో నమోదు చేయవలసియుండి, అట్లు నమోదు చేయబడని యెడల, ఆయన సబబని భావించినచో, డిజైను పునరుద్ధరణకు షరతుగా రిజిస్టరులో ఏదేని నమోదు చేయవలెనని కోరవచ్చును.

పునరుద్ధరించబడి గడువు ముగిసిన డిజైను యొక్క యజమాని హక్కులు.

14.(1) డిజైను యొక్క రిజిస్ట్రీకరణ పునరుద్ధరించినప్పుడు, రిజిస్ట్రీకృత యజమాని యొక్క హక్కులు, విహితపరచబడునట్టి నిబంధనలకు మరియు డిజైను రిజిస్ట్రీకరణ ప్రభావ రహితమైన తేది మరియు డిజైను రిజిస్ట్రీకరణ పునరుద్ధరించబడిన తేదీకి మధ్యలో ఆ డిజైను దరఖాస్తు చేయుటకైన అవకాశమును వినియోగించుట ప్రారంభించిన లేక వారికైవారు కాంట్రాక్టు ద్వారా లేక ఇతరవిధముగా సదరు అవకాశమును వినియోగించుకొనుటకు ఖచ్చితమైన చర్యలు తీసుకొనిన వ్యక్తుల రక్షణ లేక నష్టపరిహారము కొరకు కంట్రోలరు సబబని భావించి, విధించినట్టి ఇతర నిబంధనలకు లోబడి ఉండవలెను.

(2) డిజైను ప్రభావరహితమైన తేది మరియు డిజైను పునరుద్ధరించబడిన తేదీకి మధ్య రిజిస్ట్రీకృత డిజైను చౌర్యము లేక అట్టి డిజైనులో కాపీరైటు యొక్క ఉల్లంఘనకు సంబంధించి దావా లేక ఇతర చర్యలేవియు ప్రారంభించబడరాదు.

విక్రయానంతర బట్వాడాకు ముందు ఆవశ్యకాలు.

15.(1) రిజిస్టర్డ్ డిజైను వర్తించిన వస్తువుల విక్రయానంతరము వాటి బట్వాడాకు ముందు వాటి యజమాని,-

(ఎ) (రిజిస్ట్రీకరణ కొరకైన దరఖాస్తుతోపాటు ఖచ్చితమైన ప్రాతినిధ్య వస్తువులు లేక నమూనాలు అందజేయబడనిచో) విహితపరచిన సంఖ్యలో డిజైను యొక్క ఖచ్చితమైన ప్రాతినిధ్య వస్తువులు లేక నమూనాలను కంట్రోలరుకు అందజేయవలెను; మరియు అట్లు చేయుటలో అతడు వైఫల్యము చెందినచో కంట్రోలరు, అందుకొరకై యజమానికి నోటీసు ఇచ్చిన తరువాత అతడి పేరును రిజిస్టరు నుండి తొలగించవలెను; మరియు ఆ మీదట ఆ డిజైనుకు సంబంధించిన కాపీరైటు సమాప్తమగును; మరియు

(బి) అట్టి ప్రతియొక వస్తువుపై విహితపరచిన గుర్తుతో లేక డిజైను రిజిస్టరు చేయబడినదని సూచించుచూ, విహితపరచినట్టి పదములు లేక అంకెలతో గుర్తు వేయవలెను; మరియు అట్లు చేయుటలో అతడు వైఫల్యము చెందినచో, యజమాని, వస్తువుపై గుర్తువేయుటకైన జాగ్రత్తలన్నియు అతడు తీసుకున్ననే తప్ప డిజైనుకు సంబంధించి కాపీరైటు ఉన్నదని నిందితుడైన వ్యక్తికి తెలిసిన మీదట లేక అతడు నోటీసు అందుకొనిన మీదట అతిక్రమణ జరిగినదని అతడు రుజువు పరచిననే తప్ప డిజైనుకు సంబంధించి అతడి ఏదేని కాపీరైటు యొక్క ఏదేని అతిక్రమణ విషయములో ఏదేని పెనాల్టీ లేక నష్ట పరిహారము రాబట్టుకొనుటకు హక్కు కలిగి ఉండడు.

(2) వ్యాపారము లేక పరిశ్రమ హితము దృష్ట్యా, ఏదేని తరగతి వస్తువులు లేక వస్తువుల వివరణలకు సంబంధించి, గుర్తువేయుటను గురించి ఈ పరిచ్ఛేదపు ఏవేని ఆవశ్యకములను వెంటనే వర్తింపజేయకుండుటకు లేక మార్పుచేయుటకు ఏదేని వ్యాపారము లేక పరిశ్రమచే లేక దాని తరపున కేంద్రప్రభుత్వమునకు విన్నవించు కొనబడిన యెడల, కేంద్ర ప్రభుత్వము, తాము సబబని భావించినచో ఈ చట్టము క్రింది నియమము ద్వారా అది సబబని భావించునట్టి షరతులకు లోబడి, ఏదేని తరగతి వస్తువులు లేక వస్తువుల వివరణలకు సంబంధించినట్టి ఆవశ్యకములను వర్తించకుండ చేయవచ్చును లేక మార్పు చేయవచ్చును.

కాపీరైటుపై వెల్లడి ప్రభావము.

16. యజమానిచే ఎవరేని వ్యక్తికి డిజైనును వెల్లడించినట్టి పరిస్థితులలో సద్భావమునకు వ్యతిరేకముగా ఆ ఇతర వ్యక్తి డిజైను ఉపయోగించుట లేక ప్రచురించుట జరిగినయెడల మరియు డిజైను యజమానికానట్టి ఇతర వ్యక్తి ద్వారా సద్భావమునకు విరుద్ధముగా చేయబడిన వెల్లడి మరియు రిజిస్ట్రీకరణ కొరకు ఉద్దేశించిన కొత్త లేక అసలు టెక్స్ టైలు డిజైను కలిగి యున్నట్టి వస్తువుల కొరకైన మొదటి మరియు రహస్య ఉత్తరువు స్వీకరణను వెల్లడి లేక స్వీకరణ తరువాత దానికొరకై రిజిస్ట్రీకరణ చేయించుకున్నచో కాపీరైటును శాసన విరుద్ధము చేయుటకు సరిపోవు డిజైను ప్రచురణగా భావించబడరాదు.

రిజిస్ట్రీకృత డిజైన్ల తనిఖీ.

17. (1) డిజైనుపై కాపీరైటు అమలులో ఉన్నపుడు, కంట్రోలరు, డిజైనును గుర్తించుటకు వీలుపడునట్టి సమాచారమును ఎవరేని వ్యక్తి అందజేసిన మీదట మరియు విహితపరచిన ఫీజును చెల్లించిన తరువాత విహితపరచిన రీతిలో డిజైనును తనిఖీ చేయవచ్చును.

(2) ఎవరేని వ్యక్తి, కంట్రోలరుకు దరఖాస్తు చేసి మరియు విహితపరచబడునట్టి ఫీజును చెల్లించి ఏదేని రిజిస్ట్రీకృత డిజైను ధృవీకృత నకలును పొందవచ్చును.

కాపీరైటు ఉండుటను గురించిన సమాచారము.

18. కంట్రోలరు డిజైనును గుర్తించుటకు వీలైన సమాచారమును అందజేసి అభ్యర్థించి విహితపరచిన ఫీజును చెల్లించిన ఎవరేని వ్యక్తికి ఆ డిజైనుకు సంబంధించి సదరు రిజిస్ట్రీకరణ ఇంక అమలులో ఉన్నదా, ఉంటే ఏ తరగతికి చెందిన వస్తువులకు అమలులో ఉన్నదను విషయమును తెలియజేయవలెను మరియు ఆ డిజైను రిజిస్టరయిన తేదీ, దాని యజమాని పేరు మరియు అతని చిరునామాను వివరించవలెను.

రిజిస్ట్రీకరణ రద్దు.

19.(1) హితము ఉన్న ఎవరేనివ్యక్తి, ఒక డిజైను రిజిస్టరయిన తరువాత ఎపుడైనను ఆ డిజైను రిజిస్ట్రీకరణ రద్దుకొరకు ఈ క్రింది ఏదేని కారణముపై కంట్రోలరుకు అర్జీని సమర్పించవచ్చును, అవేవనగా:-

(ఎ) ఆ డిజైను ఇంతకు ముందే భారతదేశములో రిజిస్టరు చేయబడినదని; లేక

(బి) అది భారతదేశములోగాని లేక ఏదేని ఇతరదేశములోగాని రిజిస్ట్రీకరణ తేదీకి ముందే ప్రచురించబడినదని; లేక

(సి) డిజైను నూతనమైనది లేక అసలైన డిజైను కాదని; లేక

(డి) డిజైను ఈ చట్టము క్రింద రిజిస్టరు చేయదగనిదని; లేక

(ఇ) అది 2వ పరిచ్ఛేదపు ఖండము(డి) క్రింద నిర్వచించబడినట్లుగా వున్న డిజైను కాదని.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద కంట్రోలరు చేసిన ఏదేని ఉత్తరువుపై ఉన్నత న్యాయస్థానమునకు అపీలు చేసుకొనవచ్చును మరియు కంట్రోలరు అట్టి ఏదేని అర్జీని ఎపుడైనను ఉన్నత న్యాయస్థానమునకు నిర్దేశించవచ్చును మరియు అట్లు నిర్దేశింపబడిన ఏదేని అర్జీపై ఉన్నత న్యాయస్థానము నిర్ణయము తీసుకొనవలెను.

డిజైన్లకు ప్రభుత్వము బద్ధమై ఉండుట. 1970 లోని 39వది

20. రిజిస్టరైన డిజైను, ఎవరేని వ్యక్తిపై ఏలాంటి ప్రభావము కలిగియుండునో అలాంటి ప్రభావమే ప్రభుత్వముపై కూడా కలిగిఉండవలెను మరియు పేటెంట్ల చట్టము,1970 లోని అధ్యాయము 17లోని నిబంధనలు, అవి పేటెంట్లకు వర్తించునట్లుగా రిజిస్టరైన డిజైన్లకు కూడా వర్తించవలెను.

## అధ్యాయము-4

## పారిశ్రామిక మరియు అంతర్జాతీయ ప్రదర్శనలు.

ప్రదర్శనకు సంబంధించిన నిబంధనలు.

21. కేంద్ర ప్రభుత్వము అధికార రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ చట్టము నిబంధనలో విస్తరించిన పారిశ్రామిక లేదా ఇతర ప్రదర్శనలో ఒక డిజైనును లేక ఆ డిజైను వర్తించు ఏదేని వస్తువును ప్రదర్శించుట లేక ఆ డిజైను లేక వస్తువు ఉంచిన ప్రదర్శన లేదా ప్రదర్శన తరువాత కాలములో ఆ డిజైను వివరాలను ప్రచురించుట దాని యజమాని యొక్క లావాదేవీలుగాని, సమ్మతిగాని లేకుండ ప్రదర్శన నిర్వహించిన కాలావధిలో లేదా

J-152-21

ఆ కాలావధి తరువాత ఎవరేని వ్యక్తిచే డిజైను ప్రదర్శన లేదా ఆ వస్తువు లేక ఆ వివరాల ప్రచురణ ఆ డిజైనును రిజిస్టరు చేయుట లేక దాని రిజిస్ట్రేషనును శాసనమాన్యత పొందుట నుండి నివారించదు:

అయితే,-

(ఎ) డిజైను లేక వస్తువు ప్రదర్శించుచున్న లేక డిజైను వివరణలు ప్రచురించు చున్న ప్రదర్శనకారుడు కంట్రోలరుకు విహితపరచిన ప్రరూపములో ముందస్తు నోటీసునీయవలెను; మరియు

(బి) డిజైను లేక వస్తువు మొదట ప్రదర్శించిన లేక డిజైను వివరణలను ప్రచురించిన తేదీనుండి ఆరుమాసముల లోపల రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తు చేయవలెను.

## అధ్యాయము-5
## శాసనిక చర్యలు.

రిజిస్టరు చేయబడిన డిజైను యొక్క చౌర్యము.

22. (1) ఏదైనా డిజైనులో, కాపీరైటు అమలునందున్న కాలములోఎవరైన వ్యక్తి,-

(ఎ) ఒక డిజైను రిజిస్టరు చేయబడిన ఏదేని తరగతికి చెందిన వస్తువులలో ఏదేని వస్తువుకు, (ఆ డిజైను యొక్క) రిజిస్ట్రీకృత యజమాని యొక్క వ్రాత పూర్వక సమ్మతితో తప్ప, డిజైనును లేక ఏదేని మోసపూరితమైన లేక దాని స్పష్టమైన అనుకరణను అమ్మకము ప్రయోజనం నిమిత్తం అనువర్తింప చేయుట లేదా అనువర్తింపచేయునట్లు చేయుట లేక ఆ డిజైనును అనువర్తింపజేయుటకు దేనినైనను చేయుట; లేక

(బి) ఏ తరగతికి చెందిన వస్తువు కొరకై డిజైను రిజిస్టరు చేయబడినదో ఆ వస్తువునకు డిజైనును లేక ఏదేని మోసపూరితమైన లేక స్పష్టమైన అనుకరణను వర్తింపు చేసిన దానిని రిజిస్ట్రీకృత యజమాని సమ్మతిలేకుండ అమ్మకము కొరకు దిగుమతి చేసుకొనుటకు; లేక

(సి) రిజిస్ట్రీకృత యజమాని సమ్మతి లేకుండ ఏ తరగతికి చెందిన వస్తువుల కొరకై డిజైను రిజిస్టరుచేయబడినదో ఆ వస్తువునకు ఆ డిజైను లేక ఏదేని మోస పూరితమైన లేక దాని స్పష్టమైన అనుకరణ అనువర్తింపజేయ బడినదని తెలిసియుండియు అమ్మకము కొరకు ఆ వస్తువును ప్రచురించుట లేక బయలుపరచుట లేక అమ్మకము కొరకు ప్రచురింపజేయుట లేక బయలుపరింపజేయుట శాసన సమ్మతమై ఉండదు.

(2) ఎవరేని వ్యక్తి ఈ పరిచ్ఛేదమును ఉల్లంఘించినచో, అతడు, ప్రతియొక్క ఉల్లంఘనకు,

(ఎ) డిజైను యొక్క రిజిస్ట్రీకృత యజమానికి కాంట్రాక్టు ఋణముగా రాబట్టు కొనదగిన ఇరువది ఐదు వేల రూపాయలకు మించని మొత్తమును చెల్లించుటకు; లేక

(బి) యజమాని, అట్టి ఏదేని ఉల్లంఘన కొరకు నష్టపరిహారమును రాబట్టు కొనుటకు దావావేయుటకై మరియు దాని పునరావృతమునకు వ్యతిరేకముగా వ్యాదేశము కొరకు ఎంపిక చేసికొనినచో వ్యాదేశము ద్వారా నిరోధించుటకు మరియు నిర్ణయించబడునట్టి నష్టపరిహారమును తదనుసారముగా చెల్లించుటకు పాత్రుడగును:

అయితే, ఖండము (ఎ) క్రింద ఏదేని ఒక డిజైనుకు సంబంధించి రాబట్టు కొనదగిన మొత్తము డబ్బు యాబదివేల రూపాయలకు మించరాదు:

అంతేకాక ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద పరిహారము కొరకు దావా ఏదియు లేక ఏదేని ఇతర చర్యలేవియు జిల్లాన్యాయాధీశుని న్యాయస్థానము కంటే తక్కువ హోదాగల ఏదేని న్యాయస్థానములో ప్రారంభించబడరాదు.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింద పరిహారము కొరకైన ఏదేని ధావా లేక ఏదేని ఇతర చర్యలో 19వ పరిచ్ఛేదము క్రింద ఏ ఆధారములపై, డిజైను రిజిస్ట్రీకరణ రద్దుచేయవచ్చునో, ఆ ప్రతియొక్క ఆధారమును ప్రతివాద ఆధారముగా పొందుపరచవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (2)కు గల రెండవ వినాయింపులో ఏమి ఉన్నప్పటికిని, ఉప-పరిచ్ఛేదము (2) క్రింది ఏదేని దావా లేక ఇతర చర్యలో పరిహారము కొరకు 19వ పరిచ్ఛేదము క్రింద ఏ ఆధారములపై రిజిస్ట్రీకరణ రద్దు చేయవచ్చునో, ఆ ఆధారమును ఉప-పరిచ్ఛేదము (3) క్రింధ ప్రతివాద ఆధారముగా వినియోగించుకొనబడిన యెడల, ఏ న్యాయ స్థానములో అట్టి దావా లేక ఇతర చర్యయేదియు పెండింగులోఉన్నదో ఆ న్యాయ స్థానము ద్వారా అట్టి దావా లేక ఇతర చర్యయేదియు నిర్ణయము కొరకు ఉన్నత న్యాయ స్థానమునకు బదిలీ చేయబడవలెను.

(5) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద న్యాయస్థానము డిక్రీ ఇచ్చిన యెడల, ఆ డిక్రీ నకలునొకదానిని కంట్రోలరుకు పంపవలెను, అతడు, డిజైన్ల రిజిస్టరులో దానిని నమోదు చేయవలెను.

డిజైన్లకు పేటెంట్లుగా చట్టము యొక్క కొన్ని నిబంధనలు వర్తించుట. 1970లో 39వది.

23. పేటెంట్ శాసనబద్ధతను గూర్చిన సర్టిఫికేట్లు మరియు పేటెంటుదారు ద్వారా ఆధారరహితమైన శాసనిక చర్యల బెదిరింపుల ప్రత్యుపాయమునకు సంబంధించి పేటెంట్ల చట్టము, 1970 యొక్క నిబంధనలు, పేటెంటు కొరకైన నిర్దేశమునకు బదులుగా డిజైనులో

కాపీరైటు కొరకైన నిర్దేశముగా, పేటెంటుదారు కొరకైన నిర్దేశములను డిజైను యజమాని కొరకు చేసిన నిర్దేశములుగా మరియు నూతన కల్పనల కొరకైన నిర్దేశములను డిజైన్ల కొరకు ఉంచి, అవి పేటెంట్లకు వర్తించు రీతిలోనే రిజిస్ట్రీకృత డిజైన్లకు వర్తించవలెను.

## అధ్యాయము-6

## సాధారణ విషయములు

### ఫీజు

ఫీజు.

24.(1) డిజైన్ల రిజిస్ట్రీకరణ, వాటికొరకైన దరఖాస్తులు మరియు ఈ చట్టము క్రింద డిజైన్లకు సంబంధించిన ఇతర విషయములకు సంబంధించి విహిత పరచబడునట్టి ఫీజు చెల్లించవలెను.

(2) ఈ చట్టము లేక దాని క్రింద చేసిన నియమముల క్రింద ఏ చర్యకు సంబంధించి ఫీజు చెల్లించవలసి ఉన్నదో, ఆ చర్య ఫీజు చెల్లించబడిననే తప్ప ప్రభావమును కలిగియుండదు.

### పేటెంటు కార్యాలయములో రిజిస్టర్లు మరియు ఇతర దస్తావేజులను గురించిన నిబంధనలు.

ట్రస్టు నోటీసు రిజిస్టర్లలో నమోదు చేయబడరాదు.

25. ఏదేని ట్రస్టు యొక్క ఏదేని అభివ్యక్తమైన, గార్భితమైన లేక సంభావిత నోటీసు ఈ చట్టము క్రింద యుంచిన ఏదేని రిజిస్టరులో లేక కంట్రోలరుచే స్వీకరించదగిన వాటిలో నమోదు చేయబడరాదు.

రిజిస్టర్లు మరియు రిజిస్టర్ల నుండి తీసుకొన్న ఉదాహృతుల తనిఖీ.

26. ఈ చట్టపు నిబంధనలకు లోబడి, ఈ చట్టము క్రింద ఉంచబడిన ప్రతియొక రిజిస్టరు ప్రజల తనిఖీ కొరకు అనుకూలమైన అన్ని సమయములలో బహిరంగపరచవలెను మరియు అట్టి ఏదేని రిజిస్టరులోని పేటెంటు కార్యాలయము ముద్రవేసిన ఏదేని నమోదు ధృవీకృత నకళ్లను వాటిని కోరుచున్న ఎవరేని వ్యక్తికి విహితపరచిన ఫీజు చెల్లింపుపై ఈయవలెను:

అయితే, అట్టి రిజిస్టరు పూర్తిగా లేక పాక్షికంగా కంప్యూటరులో నిర్వహించబడిన యెడల ఈ పరిచ్ఛేదము క్రింద అట్టి రిజిస్టరు తనిఖీ, కంప్యూటరులో అట్లు నిర్వహించిన రిజిస్టరులోని ఏదేని సంబంధిత నమోదు యొక్క కంప్యూటరు ప్రింట్ అవుట్‌ను తనిఖీ చేయవలెను.

కంట్రోలరు నివేదికల విశేషాధికారము.

27. 45వ పరిచ్ఛేదములో పేర్కొనిన నివేదిక కానట్టి, ఈ చట్టము క్రింది కంట్రోలరు నివేదికలు లేక కంట్రోలరుకు చేసిన నివేదికలు ఎట్టి సందర్భములోను ప్రచురించబడరాదు లేక ప్రజల తనిఖీ కొరకు బహిరంగపరచరాదు.

దరఖాస్తు మొదలగునవి పరిత్యజించబడిన యెడల, ప్రత్యేక వివరణ, రేఖాచిత్రములు మున్నగునవి ప్రచురించుటపై నిషేధము.

28. డిజైను కొరకైన దరఖాస్తు పరిత్యజించిన లేక తిరస్కరించబడిన యెడల, దరఖాస్తు మరియు ఏవేని రేఖాచిత్రములు, ఫొటోగ్రాఫులు, అనురేఖనములు, నివేదనలు లేక దరఖాస్తుకు సంబంధించి వదిలిన నమూనాలను ఎపుడైనను ప్రజల తనిఖీ కొరకు బహిరంగపరచరాదు లేక కంట్రోలరుచే ప్రచురించబడరాదు.

వ్రాతమూలక పొరపాటులను సరిదిద్దుటకు కంట్రోలరుకు అధికారము.

29. కంట్రోలరు విహిత రుసుముతో బాటు అందిన వ్రాతమూలక అభ్యర్థనపై డిజైన్ రిజిస్టరులో నమోదైన డిజైను ప్రతిరూపణ లేదా ఏదైన డిజైను యజమాని పేరు, చిరునామా లేదా ఏదేని ఇతర విషయములోని వ్రాత పొరపాటును సరిదిద్దవచ్చును.

రిజిస్టరులో హస్తాంతరణ మరియు సంక్రమణల నమోదు.

30.(1) ఒక వ్యక్తి రిజిస్టరు చేయబడిన డిజైను కాపీరైటుకు హస్తాంతరణ, సంక్రమణ లేదా ఇతర శాసనిక కార్యకలాపము వలన హక్కుదారుడైనపుడు అతను విహిత పరచిన ప్రరూపములో తన హక్కుమూలమును రిజిస్టరు చేయవలసిందిగా కంట్రోలరుకు దరఖాస్తు చేసుకొనవచ్చును. కంట్రోలరు అట్టి దరఖాస్తు అందిన మీదట మరియు అతనికి సంతృప్తి కలిగే విధంగా హక్కు మూలపు రుజువులను పరిశీలించిన మీదట అతనిని అట్టి డిజైను యొక్క యజమానిగా రిజిస్టరు చేయవలెను. మరియు హస్తాంతరణ, సంక్రమణల రిజిస్టరులో లేదా హక్కు మూలముచే ప్రభావితమగు ఇతర పత్రములో విహితపరచిన రీతిలో ఈ విషయమును నమోదు చేయించవలెను.

(2) ఎవరేని వ్యక్తి రిజిస్టరైన డిజైను యొక్క తాకట్టు స్వీకర్తగా లేదా లైసెన్సుదారుగా లేదా ఇతరవిధమైన ఏదేని హితము గల వ్యక్తిగా ఉండుటకు హక్కు కలిగి ఉన్నప్పుడు ఆయన తన హక్కుమూలమును రిజిస్టరు చేయవలసిందిగా కంట్రోలరుకు విహిత ప్రరూపములో దరఖాస్తు చేసుకొనవచ్చును. అట్టి దరఖాస్తు అందిన తరువాత మరియు అతని సంతృప్తి మేరకు హక్కుమూలపు రుజువులపై కంట్రోలరు అట్టిహితమును ఏర్పరచు-చున్న దస్తావేజు ఏదైనా ఉన్నచో ఆ దస్తావేజులోని వివరములతోబాటు ఆ హితము వున్న విషయమును విహితరీతిలో డిజైను రిజిస్టరులో నమోదు చేయించవలెను.

(3) ఉపపరిచ్ఛేదము(1) లేదా ఉపపరిచ్ఛేదము (2)ల నిమిత్తము ఒక డిజైను యొక్క లేదా డిజైనులో భాగము యొక్క హస్తాంతరణ ఒక డిజైను తాకట్టు, లైసెన్సు లేదా అందులో ఏదేని హితము ఏర్పరుచుట, అవి వ్రాతబద్ధమొనర్చి సంబంధిత పక్షకారుల మధ్య వారి హక్కులు, బాధ్యతలకు వర్తించు అన్ని నియమనిబంధనలతో కూడిన పత్రముగా రూపొందించిననే తప్ప మరియు అట్టి పత్రము క్రింది హక్కుమూలము కొరకు రిజిస్ట్రేషను కొరకు దరఖాస్తును ఆ పత్రము వ్రాయబడిన ఆరు మాసములకుమించనట్టి కాలావధి లోపల

గాని లేదా కంట్రోలరు విహితరీతిలో చేయబడిన దరఖాస్తుపై అనుమతించునట్టి గరిష్ఠముగా ఆరుమాసముల తదుపరి కాలావధి లోపలగాని విహితరీతిలో దాఖలు చేయవలెను:

అయితే, ఆ పత్రము, ఉపపరిచ్ఛేదము (1) లేదా ఉపపరిచ్ఛేదము (2) క్రింది రిజిస్టరులో ఆ పత్రములోని వివరాలు నమోదైన మీదట, దానిని వ్రాయబడిన తేదీ నుండి అమలు కలిగి ఉండవలెను.

(4) ఒక డిజైను యొక్క యజమానిగా రిజిస్టరైన వ్యక్తి ఈ చట్టము యొక్క నిబంధనలకు మరియు ఎవరేని ఇతర వ్యక్తిలో నిహితమొనర్చుట వలన రిజిస్టరులో కనిపించిన ఏవేని హక్కులకు లోబడి డిజైనును హస్తాంతరణకు, లైసెన్సులను మంజూరు చేయుటకు లేదా ఇతరవిధముగా వ్యవహరించుటకు ఏదేని అట్టి హస్తాంతరణ, లైసెన్సు లేదా వ్యవహారములకుగాను ఏవేని ప్రతిఫలముల కొరకు ప్రభావము కలిగించు రసీదులను జారీచేయుటకు సంపూర్ణమైన హక్కు కలిగి ఉండును:

అయితే, ఏదేని డిజైను విషయములో ఏవేని సామ్యములను ఏదేని ఇతర చరాస్తుల విషయములో మాదిరిగా అమలు పరచవచ్చును.

(5) 31వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన దరఖాస్తు విషయంలో తప్ప, ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2) యొక్క నిబంధనలననుసరించి రిజిస్టరులో ఎలాంటి నమోదు చేయబడని దస్తావేజు లేదా పత్రము న్యాయస్థానము వ్రాత మూలకముగా నమోదు చేయునట్టి కారణములపై ఇతర విధముగా ఆదేశించిననే తప్ప ఒక డిజైను కాపీరైటునకు లేదా అందులోని ఏదేని హితమునకు హక్కును నిరూపించుటలో ఏదేని న్యాయస్థానములో సాక్ష్యముగ స్వీకరించబడరాదు.

రిజిస్టరును సరిదిద్దుట.

31.(1) కంట్రోలరు, డిజైనుల రిజిస్టరులో ఏదేని నమోదు చెయ్యక పోవడం వలన లేదా లోపించడంవల్ల లేదా ఏదేని తగినంత కారణము లేకుండా అట్టి రిజిస్టరులో చేయబడిన ఏదేని నమోదు వలన లేదా అట్టి రిజిస్టరులో ఏదేని నమోదు తప్పుగా ఉండటం వలన లేదా అట్టి రిజిస్టరులో ఏదేని నమోదులో పొరపాటు లేదా తప్పిదము వలన వ్యధితుడైన ఎవరేని వ్యక్తి విహితరీతిలో చేసిన దరఖాస్తుపై అట్టి నమోదును చేయుటకు లేదా తొలగించుటకు లేదా మార్పు చేయుటకు తనకు సబబని తోచునట్టి ఉత్తర్వును చేసి తదనుగుణంగా రిజిస్టరులో సరిదిద్దవచ్చును.

(2) కంట్రోలరు ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని చర్యలో రిజిస్టరును సరిదిద్దుటకు సంబంధించి నిర్ణయించుట అవసరమైన లేదా యుక్తమైన ఏదేని ప్రశ్నను నిర్ణయించవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద కంట్రోలరు యొక్క ఏదేని ఉత్తర్వుపై ఉన్నత న్యాయస్థానమునకు అపీలు దాఖలు చేయవచ్చును. కంట్రోలరు ఈ పరిచ్ఛేదము క్రింద

ఏదేని దరఖాస్తును ఉన్నత న్యాయ స్థానము నిర్ణయము కొరకు నిర్దేశించవచ్చును మరియు ఉన్నత న్యాయస్థానము తనకు నిర్దేశించబడిన ఆ దరఖాస్తును పరిష్కరించవలెను.

(4) రిజిస్టరును సరిదిద్దుచూ న్యాయ స్థానము యొక్క ఏదేని ఉత్తర్వులో సరిదిద్దు నోటీసుకు విహితరీతిలో కంట్రోలరుకు తామీలు చేయబడవలెను. ఆయన దానిని అందుకొనిన మీదట తదనుసారముగా రిజిస్టరును సరిదిద్దవలెను.

(5) ఈ పరిచ్ఛేదములో ఉన్నదేదియు 19వ పరిచ్ఛేదములో నిబంధించినట్లుగా ఒక డిజైను రిజిస్ట్రేషనును రద్దుచేయుచూ ఏదేని అట్టి ఉత్తర్వు చేయడానికి కంట్రోలరుకు అధికారమిచ్చునదిగా భావించరాదు.

## అధ్యాయము-7

## కంట్రోలరు అధికారములు మరియు కర్తవ్యములు

ఈ చట్టము క్రింద చర్యలలో కంట్రోలరు అధికారములు.

32. ఈ విషయములో చేయబడునట్టి ఏదేని నియమములకు లోబడి కంట్రోలరు ఈచట్టము క్రింద తన సమక్షములో ఉన్న ఏదేని చర్యలో సాక్ష్యము స్వీకరించడానికి, ప్రమాణము చేయించడానికి, సాక్షులు హాజరగునట్లు చేయడానికి, దస్తావేజుల వెల్లడి మరియు దాఖలును బలవంతపెట్టడానికి సాక్షుల పరీక్షకు కమీషనులను జారీచేయడానికి కోర్టు ఖర్చులను చెల్లించవలసిందిగా అధినిర్ణయము ఇవ్వడానికి సివిల్ న్యాయస్థానముకుగల అధికారములు కలిగివుండును మరియు అట్టి అధినిర్ణయము అధికారితోగల ఏదేని న్యాయ స్థానములో ఆ న్యాయస్థానము యొక్క డిక్రీవలె అమలు పరచబడదగినదిగా వుండును.

కంట్రోలరు విచక్షణా ధికారములను వినియోగించుట.

33. కంట్రోలరు తనకు ఈ చట్టము ద్వారా లేదా దాని క్రింద ఏదేని విచక్షణాధికారము ఈయబడినపుడు ఆయన ఆ అధికారమును, విన్నవించుకోవడానికి దరఖాస్తుదారుకు ఒక అవకాశమును (అవసరమైనచో దరఖాస్తుదారు విహిత సమయము లోపల చెప్పుటకు) ఈయకుండా ఒక డిజైను రిజిస్ట్రేషను కొరకు దరఖాస్తుదారుకు ప్రతికూలముగా వినియోగించరాదు.

కేంద్ర ప్రభుత్వము ఆదేశములు తీసు-కొనుటకు కంట్రోలరు యొక్క అధికారము.

34. కంట్రోలరు ఈ చట్టపు ఏదేని నిబంధనలను అమలుపరచుటలో ఏదేని సందేహము లేదా ఇబ్బంది ఎదుర్కొనిన ఏదేని కేసులో ఆయన ఈ విషయములో తనకు ఆదేశములు ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వమును అర్థించవచ్చును.

కొన్ని కేసులలో డిజైనును రిజిస్టరు చేయడానికి నిరాకరించుట.

35. (1) కంట్రోలరు ఏదేని ఒక డిజైనును వాడుట ప్రజాశాంతికి లేక నైతికతకు వ్యతిరేకముగా ఉన్నదని అభిప్రాయపడినపుడు అట్టి డిజైనును రిజిస్టరుచేయడానికి నిరాకరించవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద కంట్రోలరు యొక్క ఉత్తర్వుపై ఉన్నత న్యాయ స్థానమునకు అపీలు చేసుకొనవలెను.

ఉన్నత న్యాయ స్థానమునకు అప్పీళ్లు.

36.(1) కంట్రోలరు యొక్క ఉత్తర్వుపై అపీలును ఈ చట్టము క్రింద ఉన్నత న్యాయ స్థానమునకు దాఖలు చేయవలెనని ప్రఖ్యానించబడినపుడు, దానిపై కంట్రోలరు ఆ ఉత్తర్వును జారీచేసిన తేదీనుండి మూడుమాసముల లోపల ఉన్నత న్యాయస్థానమునకు దాఖలు చేయవలెను.

(2). సదరు మూడునెలల కాలావధిని లెక్కించడంలో దీనికి వ్యతిరేకంగా అపీలు చేయు ఉత్తర్వు ప్రతిని మంజూరు చేయడంలో కలిగిన కాలావధి (ఏదైన ఉన్నచో) దానిని మినహాయించవలెను.

(3) ఉన్నత న్యాయస్థానము యుక్తమని తలచినచో అట్టి అప్పీళ్లను పరిష్కరించడంలో నిపుణుల సహాయమును పొందవచ్చును మరియు ఉన్నత న్యాయస్థానము చేసిన నిర్ణయము అంతిమమైనదగును.

(4) ఉన్నత న్యాయస్థానము ఈ చట్టము క్రింద తమ సమక్షమునందున్న అన్ని చర్యల నిర్వహణ మరియు ప్రక్రియల విషయంలో ఈ చట్టములోని సంగతమైన నియమములను చేయవచ్చును.

## అధ్యాయము-8
## సాక్ష్యము మొదలగునవి

కంట్రోలరు సమక్షమున సాక్ష్యము.

37. 44వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఏవేని నియమములకు లోబడి ఈ చట్టము క్రింద కంట్రోలరు సమక్షమునందున్న ఏదేని చర్యలలో ఇందుకు విరుద్ధముగా కంట్రోలరుచే చేయబడిన ఆదేశములు లేని పక్షంలో సాక్ష్యమును అఫిడవిట్ ద్వారా ఇవ్వవలెను. అయితే కంట్రోలరు అట్లు చేయుట సబబని తలచిన ఏదేని కేసులో అఫిడవిట్ ద్వారా ఇచ్చిన సాక్ష్యమునకు బదులుగా లేదా దానికి అదనముగా మౌఖికరూపమున తీసుకొనవచ్చును. మరియు ఏదేని పక్షకారును అతని అఫిడవిటులోని విషయములపై అడ్డుపరీక్ష చేయుటకు అనుమతించవచ్చును

కంట్రోలరు ఇచ్చిన సర్టిఫికేట్ సాక్ష్యముగా ఉండుట.

38. ఈ చట్టము క్రింద కంట్రోలరుకు ప్రాధికారమీయబడిన లేదా దాని క్రింద చేయబడిన ఏదేని నియమముల ద్వారా చేయటకు లేదా ప్రవర్తించుటకు ప్రాధికారమీయ బడిన ఏదేని నమోదు విషయము లేదా వస్తువుకు సంబంధించి ఆయన చేవ్రాలు క్రింద వ్రాసి ఇచ్చినట్లు తాత్పర్యమిచ్చు ధృవపత్రమును అట్టి నమోదు చేయబడినట్లు దాని విషయముల గురించి, చేసిన లేక చేయకుండా వదిలిపెట్టిన విషయము లేదా వస్తువు గురించి ప్రథమ దృష్ట్యా సాక్ష్యముగా స్వీకరించవలెను.

పేటెంటు కార్యాలయములోని దస్తావేజుల సాక్ష్యము.

39. పేటెంటు కార్యాలయములోని దస్తావేజుల యొక్క లేదా అక్కడ ఉంచిన రిజిస్టర్లు లేదా ఇతర పుస్తకముల యొక్క ముద్రిత లేదా వ్రాత నకళ్లు లేదా ఉదాహృతులు అవి కంట్రోలరుచే ధృవీకరించబడిన పేటెంటు కార్యాలయము యొక్క సీలును కలిగి ఉండినపుడు వాటిని భారతదేశములోని అన్ని న్యాయ స్థానములలోను అన్ని చర్యలలోను తదుపరి రుజువులు లేదా వాటి నిజ ప్రతులు సమర్పించవలసిన అవసరము లేకుండా సాక్ష్యముగా అనుమతించవచ్చును:

అయితే, ఒక న్యాయ స్థానమునకు సాక్ష్యముగా సమర్పించబడిన ప్రతుల యొక్క యదార్థత లేదా ప్రామాణికతపట్ల అనుమానించుటకు కారణమున్నచో వాటి నిజ ప్రతులను సమర్పించవలసినదిగా లేదా అవసరమని భావించునట్టి తదుపరి రుజువులను సమర్పించవలసినదిగా కోరవచ్చును.

తపాలా ద్వారా దరఖాస్తులు మరియు నోటీసులు.

40. పేటెంటు కార్యాలయములోని కంట్రోలరుకి గాని లేదా ఈ చట్టము క్రింద ఎవరేని వ్యక్తి వద్ద గాని వదిలిపెట్టుటకు, ఇచ్చుటకు ప్రాధికారమీయబడిన లేదా కోరబడిన ఏదేని దరఖాస్తు, నోటీసు లేదా ఇతర దస్తావేజును అతనికి తపాలా ద్వారా పంపవచ్చును.

శిశువులు లేదా మతిస్థిమితములేని మొదలగువారిచే ప్రఖ్యానము.

41.(1) శైశవములో ఉండుట వలన, మతిస్థిమితము లేకపోవడం వలన లేదా ఇతర అశక్తత వలన ఈ చట్టము క్రింద చేయవలసి ఉన్న లేదా అనుమతించబడిన ఏదేని వివరణ ఇచ్చుటకు, ఏదేని పనిని చేయుటకు ఎవరేని వ్యక్తి అశక్తుడైనచో అతని న్యాయ సమ్మతమైన సంరక్షకుడు, కమిటీ లేదా మేనేజరు (ఎవరేని ఉన్నచో వారు) ఆ అశక్తతకు లోబడి లేదా అట్టి వ్యక్తులు ఎవరూ లేనిచో అతని ఆస్తి ఉన్న ప్రాంతముపై అధికారిత కలిగిఉన్న ఏదేని న్యాయస్థానము నియమించిన ఎవరేని వ్యక్తి పరిస్థితులు అనుమతించిన సందర్భమునకు అనుగుణముగా సాధ్యమైనంతవరకు అందుకు తదనుగుణమైన వివరణ ఇవ్వవచ్చును మరియు ఆ అశక్తతకు లోబడి అట్టి వ్యక్తి పేరుపై మరియు అతని తరపున అట్టి పని చేయవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము ఏదేని అశక్తతకు గురి అయిన వ్యక్తి తరఫున వ్యవహరించు ఎవరేని వ్యక్తి లేదా వివరణను చేయుటలో లేదా ఆ పనిని చేయుటలో హితము కలిగిఉన్న ఎవరేని వ్యక్తి ఇచ్చిన పిటీషనుపై న్యాయ స్థానము నియామకము చేయవచ్చును.

కొన్ని నిర్బంధ షరతులను నివారించుట.

42.(1)(i) రిజిస్టరైన డిజైనుకు సంబంధించి ఒక వస్తువు యొక్క ఏదేని కాంట్రాక్టులో అమ్మకము లేదా లీజులో; లేక

(ii) రిజిస్టరైన డిజైనుకు సంబంధించి ఒకవస్తువు యొక్క తయారీ లేక ఉపయోగ లైసెన్సులో; లేక

(iii) రిజిస్టరైన డిజైనుకు సంబందించి ఒక వస్తువు యొక్క ప్యాకేజి యొక్క లైసెన్సులో,

ఈ క్రింది షరతు అమలును అనగా,-

(ఎ) కొనుగోలుదారు, లీజుదారు లేదా లైసెన్సుదారు విక్రేత లేదా లీజు దాత, లైసెన్సుదాత లేదా అతని నామనిర్దేశితుల నుండి గ్రహించవలసిందిగా లేదా ఎవరేని వ్యక్తి నుండి గ్రహించుటకు గల అతని హక్కును ఏదేని రీతిలో ఏ మేరకైనను నిషేధించుటకు లేదా పరిమితిపరచుటకు లేదా విక్రేత, లీజుదాత లేదా లైసెన్సుదారు లేక అతని నామనిర్దేశితులు తప్ప రిజిస్టరైన డిజైనుకు సంబంధించిన వస్తువు లేక ఏదేని వస్తువును పొందుటను నిషేధించుటకు; లేదా

(బి) రిజిస్టరైన డిజైనుగల వస్తువుకానట్టి విక్రేత, లీజుదాత లేదా లైసెన్సుదాత లేదా అతని నామనిర్దేశితుడు సరఫరాచేయని వస్తువును ఉపయోగించుట నుండి కొనుగోలుదారు, లీజుదారు, లేదా లైసెన్సుదారును నిషేధించుటకు వారి హక్కును ఏ రీతిలోనైనను లేదా ఏ మేరకైనను పరిమితపరచు షరతునుచేర్చుట

శాసనబద్ధము కారాదు మరియు ఏదేని అట్టి షరతు శాసనమాన్యతనొందదు.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎ) లేదా ఖండము (బి)లో పేర్కొనిన స్వభావము కలిగిన షరతు ఆ ఉప పరిచ్ఛేదము క్రిందికివచ్చు షరతుగా రిజిస్టరయిన డిజైను గల వస్తువు యొక్క విక్రయము, లీజు లేదా లైసెన్సుకు సంబంధించి కాంట్రాక్టుకు ముందుగాని లేదా తరువాత గాని ప్రత్యేకముగా ఆషరతుతో కూడిన కంట్రాక్టు చేసుకోబడినదను కారణ మాత్రముననే షరతుగా ఉండుటను కోల్పోదు.

(3) 22వ పరిచ్ఛేదమును ఉల్లంఘించి చేసిన ఏదేని, కార్యమునకుగాను ఎవరేని వ్యక్తిపైగల ఏవేని చర్యల్లో అట్టి ఉల్లంఘన సమయమున రిజిస్టరైన డిజైనుకు సంబంధించిన కాంట్రాక్టు అమలులోఉన్నదని అందులో ఉన్న షరతు ఈ పరిచ్ఛేదము క్రింద చట్టవిరుద్ధ-ముగా ప్రఖ్యానించబడినదని నిరూపించుట ప్రతివాదముగా ఉండవలెను:

అయితే, ఈ ఉప-పరిచ్ఛేదములో వాది కాంట్రాక్టులో పక్షకారు కాకున్నచో అతనికి వర్తించదు. మరియు అతని పరిజ్ఞానము మరియు సమ్మతి అభివ్యక్తముగా లేక గార్భితముగా లేకుండా కాంట్రాక్టులో ఆ నిర్బంధ షరతు చేర్చబడినదని న్యాయస్థానమునకు సంతృప్తి కలుగు విధముగా నిరూపించవలెను.

(4) ఈ పరిచ్ఛేదములో ఉన్నదేదియు,--

(ఎ) ఒక ప్రత్యేక వ్యక్తిని కాకుండా వస్తువుల విక్రయము నుండి ఒక వ్యక్తిని నిషేధించు కాంట్రాక్టులోని షరతుపై ప్రభావము కలిగిఉండవు.

(బి) ఈ పరిచ్ఛేదము లేకుండా ఉంటే ఎట్లో ఆ కాంట్రాక్టు యొక్క శాసనమాన్యత చెల్లదు.

(సి) ఏ వస్తువు విషయములో డిజైను రిజిస్టరు చేయబడినదో ఆవస్తువును లీజుకు ఇచ్చు కాంట్రాక్టు లేదా ఉపయోగించు లైసెన్సులో షరతు ద్వారా లీజుదారు లేదా లైసెన్సుదారు ఆ వస్తువుకు కావలసిన లేదా దానిని వినియోగములో పెట్టుటకు లేదా మరమ్మత్తులు చేయుటకు అవసరమైనట్టి రిజిస్టరైన డిజైను గల ఆ వస్తువు యొక్క కొత్త విడి భాగములను సరఫరా చేయు హక్కు తనకుగాని లేక తన నామినీకిగాని నిలిపి ఉంచుకొనిన యెడల నిబంధనను భంగపరచదు.

(5) ఈ పరిచ్ఛేదపు నిబంధన ఈ చట్టపు ప్రారంభమునకు ముందు కుదుర్చు-కొన్న కాంట్రాక్టులకు కూడ వర్తించును మరియు ఈ పరిచ్ఛేదము ద్వారా శాసన సమ్మతము కానివని ప్రఖ్యానించబడిన ఏవేని నిర్బంధన షరతులు అట్టి ప్రారంభము నుండి ఒక సంవత్సరము ముగిసిన తరువాత అమలునందు కొనసాగ వలెను.

## అధ్యాయము-9

## ఏజెన్సీ

ఏజెన్సీ.

1970లోని 39వ చట్టము.

43. (1) ఈ చట్టము క్రింద కంట్రోలరుకు సమర్పించు అన్ని దరఖాస్తులు, సమాచారములు మరియు కంట్రోలరు సమక్షమున జరుగు అన్ని హాజరీలు న్యాయవాది ద్వారాగాని లేక పేటెంటు చట్టము,1970 యొక్క 125వ పరిచ్ఛేదము క్రింద నిర్వహించబడు పేటెంటు ఏజెంట్ల రిజిస్టరులో ఎవరి పేరు మరియు చిరునామా నమోదు చేయబడినదో ఆ ఏజెంటు ద్వారా గాని సంతకము చేయబడ వలెను.

(2) కంట్రోలరు యోగ్యుడని తలచినపుడు ఈ క్రింది విషయములు అవసరమగును:-

(ఎ) భారత దేశములో నివాసముగల ఎవరేని అట్టి ఏజెంటు;

(బి) భారతదేశములో నివసించని ఎవరేని వ్యక్తి భారతదేశములో నివసించు ఏజెంటును నియమించుట;

(సి) వ్యక్తిగత సంతకము లేక ఎవరేని దరఖాస్తుదారు లేక ఇతర వ్యక్తి హాజరగుట;

## అధ్యాయము-10

## కేంద్రప్రభుత్వ అధికారములు, మొదలగునవి.

యునైటెడ్ కింగ్ డమ్ (ఇంగ్లాండు) మరియు ఇతర ఒడంబడిక దేశములు లేక దేశముల సముదాయము లేక అంతర రాజ్య ప్రభుత్వ వ్యవస్థలతో పరస్పర ఏర్పాట్లు.

44.(1) యునైటెడ్ కింగ్ డమ్ (ఇంగ్లాండు) లేక ఏదేని ఇతర ఒడంబడిక దేశములు లేక దేశముల సముదాయము లేక అంతర రాజ్య ప్రభుత్వ వ్యవస్థల యొక్క సభ్య దేశములు లేక వారి శాసనిక ప్రతినిధి లేక హస్తాంతరణదారులు ఏదేని డిజైను భద్రత కొరకు దరఖాస్తు పెట్టుకొనిన ఎవరేని వ్యక్తి, వ్యక్తిగతంగాను లేక ఎవరేని ఇతర వ్యక్తితో కూడిగాని, ఇతర దరఖాస్తుదారుల కన్నా ముందుగా మరియు సందర్భానుసారము యునైటెడ్-కింగ్ డమ్ లేక ఏదేని అట్టి ఇతర ఒడంబడిక దేశములు లేక దేశముల సముదాయము లేక అంతర రాజ్యప్రభుత్వ వ్యవస్థలలో సభ్యులైన దేశములలోని దరఖాస్తు తేదీని అదే తేదీగా తీసుకొని, ఈ చట్టము క్రింద సదరు డిజైను రిజిస్ట్రేషను పొందుటకు అర్హత కలిగియుండును;

అయితే,-

(ఎ) ఆ దరఖాస్తు, సందర్భానుసారము యునైటెడ్ కింగ్ డమ్ లేక ఏదేని అట్టి ఇతర ఒడంబడిక దేశములు లేక దేశముల సముదాయము లేక అంతర రాజ్య ప్రభుత్వ వ్యవస్థలలో సభ్యులైన దేశములలో భద్రత కొరకు పెట్టుకొన్న దరఖాస్తు తేదీ నుండి ఆరు మాసములలోపు పెట్టుకొనియుండవలెను; మరియు

(బి) ఈ పరిచ్ఛేదములోనున్నదేదియు భారతదేశంలో రిజిస్టరు చేయబడిన డిజైను అసలు తేదికి పూర్వము జరిగిన డిజైను చౌర్యమునకు నష్టపరిహారమును రాబట్టుకొనుటకు డిజైను యజమానికి హక్కు కలుగచేయదు.

(2) డిజైను రిజిస్ట్రీకరణ, ఈ పరిచ్ఛేదములో నిర్ధిష్టపరచిన కాలావధిలోపు చేయబడు దరఖాస్తు సమయములో భారతదేశంలో ప్రదర్శించు, లేదా ఉపయోగించు లేక వివరణను ప్రచురించు లేదా డిజైనును ప్రాతినిధ్యము వహించు కారణమున మాత్రమే చెల్లకుండునదిగా చేయరాదు.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద డిజైను రిజిస్ట్రీకరణ కొరకు చేయబడిన దరఖాస్తు, ఈ చట్టము క్రింద సాధారణముగా చేయు దరఖాస్తు రీతిలో చేయవలెను.

(4) భారతదేశములో రిజిస్టరు చేయబడిన డిజైనుల భద్రత కొరకు యునైటెడ్ కింగ్ డమ్ లేక ఏదేని అట్టి ఇతర ఒడంబడిక దేశము లేక ఏదేని సముదాయ దేశాల సభ్య దేశము లేక ఈ విషయములో కేంద్రప్రభుత్వము ద్వారా అధిసూచింపబడు అంతర ప్రభుత్వ వ్యవస్థల యొక్క సాధనములు సంతృప్తికర నిబంధనలు చేసినట్లు కేంద్ర ప్రభుత్వము భావించినచో, కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా, అట్టి

అధిసూచనలో చేయబడునట్టి మార్పులు లేక చేర్పులు ఏదేని ఉన్నచో వాటితో ఈ పరిచ్ఛేదపు నిబంధనలు యునైటెడ్ కింగ్ డమ్ లో లేక ఇతర ఒడంబడిక దేశము లేక ఏవేని సముదాయ దేశాలలో సభ్యుదైన అట్టి దేశము లేక సందర్భానుసారము అంతర రాజ్య ప్రభుత్వ వ్యవస్థలో రిజిస్టరు చేయబడిన డిజైనుల భద్రత కొరకు వర్తించునట్లు ఆదేశించవలెను.

<u>విశదీకరణ-1</u>: ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము "ఒడంబడిక దేశములు", "సముదాయ దేశములు", లేక "అంతర రాజ్య ప్రభుత్వవ్యవస్థ" అనగా క్రమముగా అట్టి దేశములు, సముదాయ దేశములు లేక అంతర రాజ్య ప్రభుత్వ వ్యవస్థలు, పారిశ్రామిక ఆస్తుల భద్రత కొరకైన పారిస్ ఒడంబడిక, 1883, 1967లో స్టాక్ హోమ్ లో పునరీక్షింపబడి మరియు 1979లో సవరించబడి లేక ప్రపంచ వ్యాపార వ్యవస్థ స్థాపనకై ఏర్పడిన మల్టీలేటరల్ వ్యాపార సంప్రదింపుల యొక్క ఉరుగ్వే రౌండు ఫలితములను పొందుపరచిన అంతిమ చట్టములోని అర్థము వర్తించును.

<u>విశదీకరణ-2</u>: ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనబడిన భద్రత కొరకు ఒకటి లేక అంతకన్నా ఎక్కువ, అటువంటి భద్రతకొరకు యునైటెడ్ కింగ్ డమ్ లేక ఒకటి లేక అంతకన్నా ఎక్కువ ఒడంబడిక దేశములు, సముదాయ దేశములు, లేక అంతర రాజ్య ప్రభుత్వ వ్యవస్థ యొక్క సభ్యులైన దేశములు ఆ ఉపపరిచ్ఛేదపు ఖండము (ఎ)లో పేర్కొనబడిన అట్టి ఆరుమాసముల కాలావధిని దరఖాస్తులు చేసికొనిన మొదటి లేక సందర్భానుసారముగా మొట్టమొదటి తేదీ నుండి లెక్కించవలెను.

కంట్రోలరు యొక్క రిపోర్టును పార్లమెంటు సమక్షమున ఉంచుట.

45. కేంద్రప్రభుత్వము, కంట్రోలరు ద్వారా లేక అతని క్రింద ఈ చట్టము యొక్క నిర్వహణను గురించిన నివేదికను, సంవత్సరమునకొకసారి, పార్లమెంటు యొక్క ఉభయ సదనములు సమక్షమున ఉంచునట్లు చేయవలెను.

భారత దేశము యొక్క భద్రతకు రక్షణ.

46. ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికిని, కంట్రోలరు,-

(ఎ) భారత దేశపు భద్రత యొక్క హితమునకు భంగము ఏర్పడునని అతను భావించిన యెడల ఈ చట్టము క్రింది డిజైను యొక్క రిజిస్ట్రీకరణకు లేక డిజైను రిజిస్ట్రీకరణకు సంబంధించిన ఏ సమాచారమును వెల్లడి చేయరాదు; మరియు

(బి) భారతదేశపు భద్రత యొక్క హితము దృష్ట్యా కేంద్రప్రభుత్వము అధిసూచన ద్వారా అధికారిక గెజెటులో నిర్దిష్టపరచి, ఈ చట్టము క్రింద రిజిస్టరు చేయ బడినట్టి డిజైను రిజిస్ట్రీకరణ యొక్క రద్దు విషయమునకు సంబంధించి ఏదేని చర్యను తీసుకొనవలెను.

J-182-24

<u>విశదీకరణము:</u> ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము పదబంధము "భారతదేశ భద్రత" అనగా యుద్ధము కొరకు లేక సైనికస్థావరము ఏర్పాటు ప్రయోజనాల కొరకు లేక అంతర్జాతీయ సంబంధాలలో యుద్ధము లేక ఇతర అత్యవసరాల ప్రయోజనాల నిమిత్తము ప్రత్యక్షముగా గాని లేక పరోక్షముగా గాని ఉపయోగించు ఏదేని వస్తువును ఈ చట్టము క్రింద రిజిస్టరు చేసిన ఏదేని డిజైను యొక్క వర్తింపునకు సంబంధించి భారతదేశ భద్రత కొరకు అవసరమగు ఏదేని చర్య అని అర్థము.

నియమములు చేయుటకు కేంద్ర ప్రభుత్వమునకు అధికారము.

47. (1) కేంద్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా అధికార గెజెటులో ఈ చట్టము యొక్క నిబంధనలను నెరవేర్చుటకు నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకముగాను మరియు పైన పేర్కొన్న అధికారము యొక్క సాధారణ వ్యాపకతకు భంగము కలుగకుండ, ఈ క్రింది అన్ని లేక ఏదేని విషయముల కొరకు అట్టి నియమములు చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) 5వ పరిచ్ఛేదపు, ఉప పరిచ్ఛేదము (2) క్రింద డిజైను రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తు ప్రరూపము, పేటెంటు కార్యాలయములో దానిని దాఖలు చేయు రీతి మరియు దానితో జతపరచవలసిన ఫీజు;

(బి) 5వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (5) క్రింద రిజిస్ట్రీకరణను ఏ సమయములోపు అమలు పరచవలసి యుండుట;

(సి) 6వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1) క్రింద రిజిస్ట్రీకరణ కొరకు వస్తువుల వర్గీకరణ;

(డి) ప్రచురించబడు డిజైను వివరములు మరియు 7వ పరిచ్ఛేదము క్రింద వాటి ప్రచురణ రీతి;

(ఇ) 8వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1) క్రింద క్లెయిము చేయు రీతి;

(ఎఫ్) 8వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (5) క్రింద కంట్రోలరు దరఖాస్తు చేసుకొను రీతి;

(జి) 10వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1) క్రింద డిజైను రిజిస్టరులో నమోదు చేయవలసిన అవసరమైన అదనపు విషయములు మరియు కంప్యూటరు ఫ్లాపీలు, డిస్కెటులలో అట్టి రిజిస్టరును నిర్వహించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు;

(హెచ్) 11వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (2) క్రింద దరఖాస్తు చేసుకొను రీతి, కాపీరైటు కాలావధి పొడిగింపు కొరకు చెల్లించబడు ఫీజు మరియు దానిక్రింద చెల్లించవలసియుండు ఫీజు;

(ఐ) 12వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద డిజైను పునరుద్ధరణ కొరకు దరఖాస్తు చేసుకొను రీతి మరియు చెల్లించవలసిన అదనపు ఫీజు;

(జె) 12వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఒక దరఖాస్తులో చేరి యుండు వివరణను సత్యాపన చేసే రీతి;

(కె) 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద డిజైను రిజిస్ట్రీకరణ యొక్క పునరుద్ధరణ కొరకు చెల్లించవలసిన అదనపు ఫీజు;

(ఎల్) రిజిస్టరు చేయబడిన యజమాని యొక్క హక్కులు 14వపరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలకు లోబడి ఉండుట;

(ఎమ్) డిజైను యొక్క ఖచ్చితమైన ప్రాతినిధ్యపు సంఖ్య మరియు నమూనా, 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎ) క్రింద కంట్రోలరుకు అందజేయవలసివుండుట;

(ఎన్) వస్తువుపై తెలియజేయబడు గుర్తు, పదములు లేక అంకెలను 15 వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బి) క్రింద రిజిస్టరు చేయబడిన డిజైనుతో తెలియచేయుట;

(ఒ) వస్తువుల యొక్క ఏదేని తరగతి లేక వివరములకు సంబంధించి నియమములను వదిలివేయు లేక మార్పుచేయు మరియు ఆ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద గుర్తువేయుటకు 15వ పరిచ్ఛేదము యొక్క ఏవేని అపేక్షితములు;

(పి) 17వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1) క్రింద చెల్లింపబడు ఫీజు మరియు తనిఖీ రీతి;

(క్యూ) 17వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (2) క్రింద ఏదేని డిజైను యొక్క ధృవీకృత నకలును పొందుటకు చెల్లించబడు ఫీజు;

(ఆర్) 18వ పరిచ్ఛేదము క్రింద ఫీజు చెల్లింపును కంట్రోలరుకు తెలియపరచుట;

(ఎస్) 21వ పరిచ్ఛేదపు వినాయింపులోని ఖండము (ఎ) క్రింద కంట్రోలరుకు నోటీసు ఇచ్చుటకైన ప్రరూపము;

(టి) 24వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1) క్రింద డిజైనుల రిజిస్ట్రేషను మరియు దాని కొరకైన దరఖాస్తు యొక్క విషయములో మరియు డిజైనుకు సంబంధించిన ఇతర విషయాలలో చెల్లింపబడు ఫీజు;

(యు) 26వ పరిచ్ఛేదము క్రింద రిజిస్టరులోని ఏదేని నమోదు యొక్క ధృవీకృత నకలు ఇచ్చుటకు చెల్లింపబడు ఫీజు;

(వి) 29వ పరిచ్ఛేదము క్రింద ఏదేని గుమాస్తా తప్పిదమును సరిచేయుటకు వ్రాతపూర్వకముగా ఇచ్చు అభ్యర్థనలకు జతపరచబడు ఫీజు;

(డబ్ల్యు) యజమానిగా రిజిస్ట్రేషను చేయుట కొరకైన దరఖాస్తు ఉండవలసిన ప్రరూపము మరియు కంట్రోలరు, 30వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద హక్కును కలుగజేయు హస్తాంతరణ, సంక్రమణ మరియు ఇతర పత్రము యొక్క రిజిస్టరులో చేయబడు నమోదుకు అనుసరించవలసిన రీతి;

(ఎక్స్) హక్కు మూలము కొరకు చేయు దరఖాస్తు ఉండవలసిన ప్రరూపము మరియు కంట్రోలరు 30వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద అట్టి హితమును ఏర్పరచు పత్రము ఏదేని ఉన్నచో దానియొక్క వివరములతో డిజైను రిజిస్టరులో హితమును నమోదు చేయబడుటకు ఇచ్చు నోటీసుకు అనుసరించవలసిన రీతి;

(వై) 30వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము(3)లో నిర్దేశించబడిన రిజిస్ట్రేషను కొరకైన దరఖాస్తును మరియు కాలావధిని పొడిగించుట కొరకు చేయు దరఖాస్తును దాఖలు చేయు రీతి;

(జెడ్) 31వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద రిజిస్టరును సరిదిద్దుట కొరకు కంట్రోలరుకు దరఖాస్తు చేయు రీతి;

(జెడ్.ఏ) 31వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద కంట్రోలరుపై తామీలు చేయబడు సరిదిద్దు నోటీసు రీతి;

(జెడ్.బి) 32వ పరిచ్ఛేదము క్రింద కంట్రోలరు సమక్షమున చర్యల క్రమబద్ధీకరణకు నియమములు;

(జెడ్.సి) 33వ పరిచ్ఛేదము క్రింద కంట్రోలరు ద్వారా ఆకర్షింపబడుటకైన దరఖాస్తు దారులకు మంజూరు చేయవలసిన సమయము;

(జెడ్.డి) 36వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అపీలుకు జతపరచబడు ఫీజు;

(జెడ్.ఇ) కోరబడు లేక విహితపరచబడు ఏదేని ఇతర విషయము.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద నియమములు చేయు అధికారము, పూర్వ ప్రచురణ పిమ్మట చేయబడు నియమపు షరతులకు లోబడియుండును.

(4) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన పిమ్మట వీలయినంత త్వరగా, పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక్క సదనము సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినములు ఒకే అధివేశనములోగాని,రెండు లేక అంతకుమించి వరుసగా వచ్చు అధివేశనము లలోగాని చేరియుండవచ్చును. మరియు పైన చెప్పిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనేవచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమమును చేయరాదని ఉభయసదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమమును అట్లు మార్పుచేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును. అయినప్పటికిని, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని, అంతకు పూర్వము ఆ చట్టము క్రింద చేసిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

## అధ్యాయము-11
## రద్దు మరియు వ్యావృత్తి

రద్దు మరియు వ్యావృత్తి.
1911లో 2వది
1911లో 2వది
1897లోని 10వది.

48. (1) డిజైనుల చట్టము, 1911 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) డిజైనుల చట్టము, 1911 క్రింది రద్దులు, ఏదేని అధిసూచన, నియమము, ఉత్తరువు, అపేక్షితము, రిజిస్ట్రీకరణ, ధృవపత్రము, నోటీసు, నిర్ణయము, నిర్ధారణ, ఆదేశము, ఆమోదము, ప్రాధికారము, అనుమతి, దరఖాస్తు, అభ్యర్థన లేక జారీచేసిన, ఇచ్చిన లేక పూర్తిచేసిన పని విషయములలో సాధారణ ఖండముల చట్టము, 1897లోనున్న నిబంధనలకు భంగము కలుగకుండా ఈ చట్టపు ప్రారంభములో అమలులోనున్నచో, దాని అమలు కొనసాగును మరియు ఈ చట్టపు తత్సంబంధ నిబంధనల క్రింద, జారీచేసిన, ఇచ్చిన లేక పుర్తి చేసినట్లుగా అమలు కలిగియుండును.

(3) ఈ చట్టపు నిబంధనలు, ఈ చట్టపు ప్రారంభములో పెండింగులోనున్న డిజైనుల రిజిస్ట్రీకరణకైన అన్ని దరఖాస్తులకు మరియు దానికి సంబంధించిన ఏవేని చర్యలకు మరియు వాటిననుసరించి మంజూరు చేసిన ఏదేని రిజిస్ట్రీకరణకు వర్తించును.

(4) ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టపు ప్రారంభములో ఏదేని న్యాయ స్థానమునందు పెండింగులోనున్న ఏదేని చర్య, ఈ చట్టము పాస్ చేయబడకున్నట్లుగా ఆ న్యాయస్థానములో కొనసాగవచ్చును.

(5) ఉప పరిచ్ఛేదము (2)లో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టపు ప్రారంభమునకు పూర్వము రిజిస్టరు చేయబడిన డిజైనులలోని కాపీరైటు యొక్క ముగింపు తేదీ, ఈ చట్టపు నిబంధనలకు లోబడి, అది దేనికి రిజిస్టరు చేయబడినదో దానికి అయిదు సంవత్సరముల కాలావధి ముగిసిన తరువాత అవ్యవహిత తేదీ అగును మరియు అసలు కాలావధి యొక్క ముగింపు నుండి రెండవ కాలావధి కొరకు కాపీరైటు యొక్క కాలావధి పొడిగింపునకు అయిదు సంవత్సరముల కాలావధికి తరువాతి అవ్యవహిత తేదీ అగును.

24.A